
సకుటుంబ ఆహ్లాద వీచిక
మాసపత్రిక
డిశంబర్- 2013
₹ 15/-

సకుటుంబ ఆహ్లాద వీచిక
# చినుకు
మాసపత్రిక
సంపుటి : 9 సంచిక : 9

105

సంపాదకులు
నండూరి రాజగోపాల్
సెల్ : 98481 32208

డిశంబర్ - 2013

పేజీలు : 72 + 4

అసోసియేట్ ఎడిటర్
జనార్ధన్ లంకె
సెల్ : 98485 36113

ఫీచర్స్ ఎడిటర్
సింగంపల్లి ఆశోక్ కుమార్
సెల్ : 9246277375

మార్కెటింగ్ & అడ్వర్‌టైజింగ్
జి. శ్రీనివాస రావు
సెల్ : 97050 77377

| | | |
|---|---|---|
| విడి ప్రతి | : | ₹ 15/- |
| సంవత్సర చందా | : | ₹ 200/- |
| 3 సంవత్సరాలకు | : | ₹ 500/- |
| 5 సంవత్సరాలకు | : | ₹ 800/- |
| జీవిత చందా | : | ₹ 5000/- |

(రు.75/-ల ప్రత్యేక సంచికతో సహా)

U.S.A. -30 $

చందాలు చినుకు పబ్లికేషన్స్, విజయవాడ
పేర ఈ క్రింది చిరునామాకు పంపవలెను.
దత్తాస్ నయాబజార్, రాజ్ యువరాజ్ థియేటర్స్ ఎదురుగా
గాంధీనగర్, విజయవాడ - 520 003,

E - mail: editor.chinuku@gmail.com
editor_chinuku@yahoo.com

పబ్లికేషన్స్ కన్సల్టెంట్
కె. రఘురామరాజు, హైదరాబాద్
సెల్ : 98493 50555

All Legal Matters
Subject to Vijayawada Jurisdictiion only

# ఈ సంచికలో...

## కథలు

రేణు
'మిసిమి' అశ్వినీ కుమార్ 14

ముగింపుకు ముందు
డా॥ వి. చంద్రశేఖరరావు 24

'నేను'లో 'నేను'న్నది
మొలుగు కమలాకాంత్ 46

చలి
కమలాదాస్ / ఎల్.ఆర్.స్వామి 56

ఇదీ ముగింపు
విహారి 64

## శీర్షికలు

గెలుపు
యండమూరి వీరేంద్రనాథ్ 4

మేరా 'భారత్' మహాన్
చలసాని నరేంద్ర 6

నేలమీది నక్షత్రం
తోట అపర్ణ 10

ఇండియన్ ఇంక్
జాన్సన్ చోరగుడి 18

జగమంత కుటుంబం
జగద్ధాత్రి 20

భారతీయ నవల
వాడ్రేవు వీరలక్ష్మీదేవి 30

మావి చిగురు
వంశీకృష్ణ 34

హ్యూమర్ ఎక్స్‌ప్రెస్
యర్రంశెట్టి శాయి 38

ఆసియా అక్షరం
రామతీర్థ 44

ఆరోగ్య భాగ్యం
డా॥ జి.వి. పూర్ణచందు 53

సంగతులు సందర్భాలు
ఇంద్రగంటి శ్రీకాంత శర్మ 54

కోర్టు కథలు
కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ 62

నా ఆత్మకథలో ఒక పేజీ
రంగనాయకమ్మ 68

అణువు
సింగంపల్లి ఆశోక్‌కుమార్ 72

## ఇంకా...

తిలక్ కథలు
తంగిరాల వెంకట సుబ్బారావు 33

మంచి పుస్తకం
రా.రా.ప్రసాద్ 49

ప్రియమైన నీకు
ప్రియతమ్ 51

ముక్కల పులుసు
సుధామ 52

సీరియల్
డి.సి.పి ఇంద్రజిత్ మళ్ళీ వచ్చాడు
రావులపాటి సీతారాంరావు 40

కవితలు 60 61

సరసి కోలాహలం 17 26 43

జీవనలాలసను పదిల పరుస్తున్న శేఖర్ కమ్ముల 36
'చినుకు' రాజగోపాల్

| ముఖచిత్రం | రేఖాచిత్రాలు | అలంకరణ |
|---|---|---|
| అనుష్క | కృష్ణమోహన్ | సురేష్.కె |

# సందర్భం

## భరోసా కోల్పోతున్న బతుకులు...

తుఫాన్లు, ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు ప్రమాదాలు ఊహించని విధంగా మనుష్యుల ప్రాణాలను తీసుకుపోతుంటే, ఉగ్రవాదులు, ఉన్మాదులు భూమిపై మనిషి జాడ లేకుండా చెయ్యడానికి నడుం కట్టారనిపిస్తుంది. ATM హత్యలు, అమ్మాయిలపై దాడులు, కిడ్నాప్‌లు, దోపిడీలు... 1980లోనే మునిపల్లెరాజుగారి కథలో ఒక అమ్మాయి ఉంటుంది "ఇది అడవి సామి" అని. నిజంగానే మనం సమాజంలో కాదు, అడవిలో ఉన్నామనిపిస్తుంది. కనీసం, ఆటవికనీతి కూడా మర్చిపోయిన మృగాల మధ్య బతుకులు ఎంత భరోసా కోల్పోతున్నాయో అనిపిస్తుంది.

ఒక నేరం జరగగానే, ఆ నేరంపై విచారణని, పడిన శిక్షని ప్రకటించే కాలం చాలా సుదీర్ఘంగా ఉండడం, తీరా శిక్షపడే కాలంలో అనేక ప్రభావాలు పని చేయడం, కొత్త నేరం జరగడానికి, కొత్త నేరస్తులు తయారుకావడానికి అవకాశాలు ఎక్కువవుతున్నాయి. ఈ మధ్య తరచూ జరిగిన నేరాలలోని నేరస్తులని గమనించినపుడు ఎక్కువమంది కొత్తగా నేరం చేస్తున్నవాళ్ళు కావడం, 17 నుండి 25 ఏళ్ళలోపు వయసువారు కావడం గమనార్హం. ప్రేరేపిత ఉగ్రవాదులను పక్కన పెడితే, నేడు జరుగుతున్న అనేక నేరాలకు కారకులు మామూలు కుర్రవాళ్ళే. దీనికి కారణం ఎక్కువగా లైంగికపరమైన ఉత్తేజాలని ఆపుకోలేక పోవడమే. డబ్బు గురించి హత్యలు, నేరాలు ముప్పయ్ శాతంగా వుంటే, లైంగిక పరమైన నేరాలు డెబ్బయ్ శాతంగా వుంటున్నాయి. సినిమాలు, హద్దులు లేని ఇంటర్‌నెట్ బ్రౌజింగ్, తెల్లవార్లూ జరుగుతున్న పార్టీలు, పబ్‌లు, పిల్లలని విచ్చలవిడిగా వదిలేస్తున్న తల్లిదండ్రులు, విపరీతమైన ఆదాయ వనరులు, కాపాడే సోషల్ స్టేటస్ కలిసి ఈ నేలపై స్త్రీలనీ, పసిపిల్లలని బతక నివ్వకుండా చేస్తున్నాయి.

రెండో దశలో, ఆర్థిక నేరాలు భారతదేశాన్నే కాదు, మొత్తం ప్రపంచాన్నే కుదేలుపరుస్తున్నాయి. చిట్‌లు, మనీ లాండరింగ్, రియల్ ఎస్టేట్‌లాంటి వ్యాపారాలు అనేక మారణ హోమాలకి కారణమవుతున్నాయి. రోజువారి శ్రమ చేసి, ప్రతి చెమట చుక్కతో పైసాపైసా కూడబెట్టిన చిన్నచిన్న కుటుంబాలు ఆర్థిక నేరాల వలన మట్టి కొట్టుకు పోతున్నాయి. ఎవర్ని నమ్మాలో, ఎవర్ని నమ్మకూడదో తెలియని పరిస్థితులలో, ఆర్థిక ఘోరాల వలన వెలుగులోకి రాని జీవన వేదనలెన్నో మౌనంగా కన్నీరు కారుస్తున్నాయి.

ఇక ప్రకృతి వైపరీత్యాలు, రైతులకు, శ్రామికులకి, పల్లెకారులకి కంటి మీద నిద్రని దూరం చేస్తున్నాయి. పై రెండు విషాదాలు రాజకీయ, పాలనావైఫల్యాలమీద జరుగుతుంటే, ప్రకృతి వైపరీత్యాలు కేవలం వాతావరణ సమతుల్యతాలోపం వలన జరుగుతున్నాయి. నివారణకు సరైన మార్గాలు చూపకపోవడం వలనకూడా మనం ఎక్కువ నష్టాన్ని చవి చూడాల్సి వస్తోంది. ప్రతి నెలా ఇలా తుఫాన్‌లు అల్లకల్లోలం చేస్తుంటే, బతకడం ఎలా భగవంతుడా? అని జనం ఏడుస్తుంటే...మిగిలిన శిలాజాలపై రాజకీయ ప్రచారం కొనసాగిస్తున్నారు నేటి మన రాజకీయ నాయకులు.

రాజకీయం అంటే కేవలం పదవులకి, పలుకుబడులకి, దాని ద్వారా వచ్చే డబ్బు తప్ప ప్రజలకు ఉపయోగపడే మార్గంగా కనపడకపోవడమే ఇవాల్టి విషాదం. ప్రమాదం జరిగినప్పుడో, ప్రళయం వచ్చినప్పుడో తప్ప, ఆ తరువాత ముందు కూడా కనపడని రాజకీయ, ప్రభుత్వ హడావుడుల మధ్య...సామాన్య జనం బతుకు నీళ్ళల్లో వెలిగించిన కొవ్వొత్తి అయిపోయింది.

ఇప్పటికైనా...జనం గురించి ఆలోచిస్తే...ఇప్పటికైనా ప్రశాంతమైన పరిస్థితి స్వీకారం చుట్టేలా ప్రయత్నిస్తే... రేపటికి వేదన దూరమవుతుంది.

**క్షేమమైన రాష్ట్రం కోసం...**

*నండూరి రాజగోపాల్*

యండమూరి వీరేంద్రనాథ్



# గెలుపు



*గెలుపు నిరంతరం. గెలుపుకి కామాలేగానీ ఫుల్‌స్టాపులు లేవు. క్లాసులో ఫస్ట్ మార్కు, ఆటల్లో గెలుపు, మొదటి జీతపు పాకెట్, భాగస్వామితో మంచి రొమాన్సు, మొదటి వాహనం కొనుక్కోవడం, తల్లిని పుణ్యక్షేత్రాలకి తీసుకెళ్ళటం, పిల్లలు రాంకులు సాధించటం, కొత్త ఇల్లు, మొదటిసారి స్టేజిపై నిర్భయంగా మాట్లాడటం... అన్నీ విజయాలే.*

**ఇంటర్వ్యూలో** ఒక జర్నలిస్టు నన్నడిగాడు "మీరు ఇన్ని వ్యక్తిత్వ పుస్తకాలు వ్రాశారు కదా? మీ దృష్టిలో విజయం అంటే ఏమిటి?" అని.

దానికి సమాధానంగా నేను, "రేపు మరింత ఆనందంగా ఉండటం కోసం, ఈ రోజు ఆనందంగా పనిచెయ్యటం" అని చెప్పాను.

'విజయం సాధించటం కోసం సంతోషాలన్నీ పక్కన పెట్టి పని చెయ్యాలి' అని కొందరు అనుకుంటారు. కాదు. చేసిన పనిని ఆనందించటమే విజయం. చిన్న పిల్లలు క్రికెట్ ఆడటాన్ని ఆనందిస్తారు. 'గెలుపు' కేవలం బోనస్ మాత్రమే. ఈ విషయాన్ని నేను చాలాసార్లు ప్రస్తావించాను.

"నా మానసిక ఆరోగ్యానికి నేను మాత్రమే బాధ్యుడిని" అని బలంగా నమ్మండి. మన దైనందిన జీవితంలో జరిగిన ప్రతీ సంఘటన, అనుభవం మన మనసులో ఆహ్లాదకరమైనదిగానూ, దుఃఖభరితమైనదిగానూ లేక తటస్థమైనదిగానూ నిలిచిపోతుంది. ఆహ్లాదకరం కాని సంఘటనలు మనసుని కృంగదీస్తాయి. వాటి ప్రభావం ఆరోగ్యం మీద కూడా వుంటుంది. గొప్ప నాయకులు, శాస్త్రవేత్తలు, పుణ్య పురుషులు చరిత్రలో నిలచిన గొప్ప వాళ్ళందరూ ఎనభై ఏళ్లకు పైగా ఆరోగ్యంగా జీవించడానికి కారణం, వృద్ధాప్యం వరకూ ఆరోగ్యకరంగా పనిచేయటానికి కారణం వారికి వారి పనుల్లో కలిగే ఆనందమే. అదే... గెలుపు...!

గెలుపు నిరంతరం. గెలుపుకి కామాలేగానీ ఫుల్‌స్టాపులు లేవు. క్లాసులో ఫస్ట్ మార్కు, ఆటల్లో గెలుపు, మొదటి జీతపు పాకెట్, భాగస్వామితో మంచి రొమాన్సు, మొదటి వాహనం కొనుక్కోవడం, తల్లిని పుణ్యక్షేత్రాలకి తీసుకెళ్ళటం, పిల్లలు రాంకులు సాధించటం, కొత్త ఇల్లు, మొదటిసారి స్టేజిపై నిర్భయంగా మాట్లాడటం... అన్నీ విజయాలే.

ఒక జోకు సొంతంగా తయ్యారు చెయ్యటం కూడా విజయమే. మీరు సెల్‌ఫోన్‌లో, ఇంటర్నెట్‌లో చాలా కొటేషన్లు, జోకులు, ఇతర ఆసక్తికరమైన మెసేజ్‌లు చదివే వుంటారు. కొన్నిటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసుంటారు. దాదాపు మిలియన్‌పైగా జోకులూ, సూక్తులూ ఈ ప్రపంచంలో ఎవరో ఒకరు, ఎక్కడో ఒక దగ్గర, ఎప్పుడో ఒకప్పుడు సృష్టించినవే కదా. మీరెప్పుడైనా ఒక సొంత జోకునిగానీ, సూక్తినిగానీ తయారుచేసారా? ప్రయత్నించి చూడండి. అదేమీ మీరనుకున్నంత కష్టమైనది కాదు. ఒక్కసారి మీరొక మంచి కొటేషన్‌గానీ, జోకునిగానీ నిర్మించగలిగితే అది ఒక అద్భుతమైన అనుభవం అవుతుంది.

ఒక మిత్రుడు ఈ పుస్తకం తాలుకు వ్రాత ప్రతి చదివి ఆ సాయంత్రం పార్టీలో "ఈ పార్టీ అయిపోయేలోపులో సొంతంగా ఒక జోక్ ఆలోచించి చెప్పు చూద్దాం" అని ఛాలెంజ్ చేసాడు. ఆ గొడవ, హడావుడిలో ఆలోచించటం కష్టమే అయినా పార్టీ మూడ్‌కి అనుగుణంగా ప్రయత్నం చేసాను.

## మనిషికి జంతువుకి తేడా



"నేను లేనప్పుడు మా ఆయన 'కమ్మా...కమ్మా...కమలా' అంటూ వంటింట్లోకీ, బెడ్రూంలోకి నిమిషానికి ఒకసారి తిరుగుతారు. ఎంత అదృష్ట వంతులు కమలగారూ మీరు..."

"నా పేరు రాజేశ్వరి"

"మరి కమల ఎవరు?"

"మా పని మనిషి"

**నైపుణ్యం, కోరిక, తెలివి:** మన జీవితాల్లో ట్రాజెడీ ఏమిటంటే ప్రతీ మనిషికీ ఖరీదయిన హోటళ్ళలో తినాలనీ, సినిమాలు చూడాలనీ, కొత్తబట్టలు కొనుక్కోవాలనీ, మోడరన్ బైకులు నడపాలనీ వుంటుంది.

యుక్త వయసులో ఉత్సాహం, శక్తి, బోలెడంత సమయం ఉంటాయి. కానీ డబ్బు ఉండదు.

మధ్య వయసులో ఆసక్తి వుంటుంది. డబ్బు సంపాదనలో పడి ఆనందించటానికి సమయం వుండదు.

వృద్ధాప్యం వచ్చేసరికి డబ్బు, సమయం వుంటాయి. కానీ శక్తి వుండదు.

నేను నిర్వహించే వ్యక్తిత్వ వికాస తరగతుల్లో పిల్లల్ని, "మనిషికీ జంతువుకీ మధ్య ముఖ్యమైన తేడాలు కొన్ని చెప్పండి" అని అడిగినప్పుడు రకరకాల సమాధానాలు వస్తూ వుంటాయి. మాట్లాడటం, నవ్వటం లాటి తేడాలు పక్కన పెడితే 'కోరిక, తెలివి, నైపుణ్యం' అనే మూడు ముఖ్యమైన వ్యత్యాసాలు మనిషిని జంతువు నుంచి వేరుచేస్తాయి. వీటికి దగ్గరగా వుండాలన్న కోరికే మనిషికి చెట్లమీద ఇల్లు కట్టుకోవాలన్న తెలివి నేర్పింది. మాంసాహారం తినాలన్న కోరికే బాణం తయారు చెయ్యటం నేర్పింది. మనిషి చేతి వేళ్ళు విడివిడిగా పొడవుగా ఉండబట్టే అతడు ఇవన్నీ సాధించ గలిగాడు. అదే నైపుణ్యం. ఈ మూడు అర్హతలూ లేని పక్షంలో మనిషి ఇప్పటికీ జంతువులాగానే బ్రతుకుతూ వుండేవాడు. ఈ మూడూ సరైన పాళ్ళలో వున్న మనుషులు గెలుస్తారు. లేకపోతే వివిధ రకాలైన ప్రవృత్తులకి లోనవుతారు. ఈ మూడు కాంబినేషన్లు ఇప్పుడు పరిశీలిద్దాం.

**ఛాటర్స్ :** అవసరమైన తెలివి, ఇతరులతో గుర్తింపబడాలనే 'కోరిక' ఎక్కువ ఉండి, 'నైపుణ్యం' లేని వారు వదరుబోతులుగా మారతారు. అధిక ప్రసంగం ద్వారా తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తారు. ఇలాంటివారిని మనం రైలు ప్రయాణాల్లోనూ, పెళ్ళి మండపాల్లోనూ చూస్తూ వుంటాం. ఏ విషయం గురించి అయినా అంతా తమకే తెలుసన్నట్టు మాట్లాడతారు. "నోట్ల కంటే నాణాలే ఎక్కువ శబ్దం చేస్తా"యన్న సూక్తి ఇలాంటివారి కోసమే సృష్టింపబడింది.

*ఇతరుల నమ్మకంపై ఆడుకునే వారు చాలా తెలివైన వాళ్ళు అయి వుంటారు. 'ఈ ఆయిల్ రాసుకుంటే జుట్టు నల్లబడదు' అన్న ప్రకటనపై ఒకరు కోర్టుకెళ్ళాడు. "అవును. ఎందుకంటే, ఈ నూనె రాసుకుంటే అసలు జుట్టే ఉండదు కాబట్టి" అని వాదించి అమ్మకందారు కేసు గెల్చాడట.*

**మోటర్ మెకానిక్స్ :** నైపుణ్యం, తెలివి వుండి కోరిక తక్కువ వున్న వాళ్ళు యజమానులకోసం పని చేస్తారు. అత్యద్భుతమైన నైపుణ్యం వుంటుంది. కానీ సొంత కంపెనీ పెట్టుకోవాలన్న కోరిక కానీ, ఉన్న కంపెనీలో పెద్ద పొజిషన్‌కి వెళ్ళాలనే తపనకానీ వుండదు. 'నాకు వస్తున్న జీతం చాలు' అనే ఉద్దేశ్యంతో వుంటారు. రొటీన్ జీవితాన్ని ఇష్టపడతారు.

**ఛీటర్స్:** నైపుణ్యమూ, కోరికా ఎక్కువ వుండి అవతలవారిని మోసం చెయ్యకూడదనే జ్ఞానం లేనివాళ్ళు మోసగాళ్ళుగా మారతారు. తమ కోరిక తీర్చుకోవడానికి నైపుణ్యాన్ని వాడుకుంటారు. పదవి కోసం, అధికారం కోసం, డబ్బుకోసం ఎంతటి పనికైనా దిగజారే రాజకీయనాయకులూ, హత్యలు చేసే మాఫియా గ్యాంగులూ, ప్రజల డబ్బు తినేసి కంపెనీలు ఎత్తేసేవాళ్ళూ ఈ కోవలోకి వస్తారు.

హర్షద్ మెహతా అనే ఒక సెకండ్ గ్రేడ్ ఫెయిల్డ్ స్టూడెంట్, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లోని లొసుగులు వాడుకొని 5000 కోట్ల రూపాయలతో ప్రజలనూ, బ్యాంకులనూ మోసం చేసాడు. కృత్రిమంగా షేర్ల రేట్లు పెరిగిపోయాయి. ఒకానొక సమయంలో ఇండెక్స్ 1200 నుండి 2000 కు చేరింది. ఒక పత్రికా విలేఖరి దీని గురించి పరిశోధన చేయగా అసలు విషయం బయటపడి రాత్రికి రాత్రి ఇండియన్ మార్కెట్ కుప్ప కూలిపోయింది. చాలామంది బికారులై పోయారు. కొంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. హర్షద్ మెహతా ట్రయల్ ఇంకా జరుగుతూ వుండగానే జైల్లో మరణించాడు. ఈ స్కాం ఆధారంగా తరువాత 'గల్ఫా' అనే చిత్రం కూడా వచ్చింది.

అసౌకర్యం పెరిగే కొద్దీ దాన్నించి బయట పడే మార్గం వెతుకుతాడు మనిషి. ఆ బలహీనతను కాష్ చేసుకోవడానికి కొందరు రెడీగా వుంటారు. కొత్తకొత్త మార్గాలు కనిపెడతారు. పేరులో అక్షరం మారిస్తే అద్భుతమైన భవిష్యత్తని, అక్షరానికి ఐదువేలు తీసుకుని తన భవిష్యత్తు బాగు చేసుకుంటాడు ఒకరు. తాము తయారు చేసిన జింక చర్మం మీద ఉత్తరం దిక్కు వైపు కూర్చుని చదివితే ఫస్ట్ రాంకు వస్తుందంటాడు మరొకరు. ఆయిల్ పుల్లింగ్ చేస్తే ఆరోగ్యానికి ధోకా లేదని ఆ మధ్య చాలా పుస్తకాలు వచ్చాయి. ఎక్కువ కాలం అది పని చెయ్యక ఇటీవలి కాలంలో డిమాండ్ తగ్గింది.

ఇతరుల నమ్మకంపై ఆడుకునే వారు చాలా తెలివైన వాళ్ళు అయి వుంటారు. 'ఈ ఆయిల్ రాసుకుంటే జుట్టు నల్లబడదు' అన్న ప్రకటన పై ఒకరు కోర్టుకెళ్ళాడు. "అవును. ఎందుకంటే, ఈ నూనె రాసుకుంటే అసలు జుట్టే ఉండదు కాబట్టి" అని వాదించి అమ్మకందారు కేసు గెల్చాడట.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2387**

* * *